# మోదమా ? ఖేదమా

"భగవంతు డొక్కడే రక్షించ గలడు" అన్నాడు. డాక్టర్.

హెన్రీ మొహం పాలిపోయింది. అతని భార్య, నవయవ్వనవతి – ఎన్నో ఆనందక్రీడలను ఎరిగిన ఆ మంచం మీదనే పరుండి, మృత్యుదేవత తన చల్లని చేతుల్ని మొహంమీదికి జాచటాన్ని గమనించి వెలవెల బోయింది. తనబాధను వెల్లడించే కేక వేయవలసిన పరిస్థితుల్లో, హెన్రీ ఎంతో ప్రయత్నం మీద నిలవతొక్కుకో గలిగాడు. ఆ నిరాశాఘాతాన్ని ఆ ప్రదేశంలో తట్టుకోలేక అతడు పక్కగదిలోకి పరుగెత్తి పడకకుర్చీలో కూలబడ్డాడు. మొహాన్ని రెండు చేతులమధ్యా దాచుకున్నాడు.

పాపం – విసా! ఈ మధుర జీవితంలో ప్రవేశించి ఇంకా సంవత్సరమన్నా కాలేదు. వికసించిన పుష్పం మీద హిమబిందువులు పడి, ఒక కొత్త శోభను ఇచ్చిన సమయంలోనే, అది హఠాత్తుగా రాలిపోవలసిన దుస్థితి దాపరించింది! నవయవ్వనంతో మెరిసిపోతూ, తనను కరుణించి దివినుంచి దిగి వొచ్చిన దివ్యాంగనవలె, విలాసంగా తన యీ దుమ్ముతోకూడిన ఇంటిలోకి ప్రవేశించి, ధూళి దులిపి, ఎలుకల్ని పారద్రోలి, కిటికీలు తెరిచి ప్రకృతి ప్రసాదించే వెలుగునూ, సూర్యరశ్మినీ ఆహ్వానించి, చిందరవందరగా ఉన్న తన పుస్తకాలను క్రమపద్ధతిలో అమర్చి... ఆ దృశ్యాలన్నీ అతనికళ్లముం దున్నవి. ఇప్పుడు ఆ పుస్తకాలు, తాను నిర్లక్ష్యంచేసిన కారణంగా, అందుకు కారణభూతురాలైన తమ విరోధి విసామీద క్రూరమైన ప్రతీకారాన్ని సాధించేందుకు సిద్ధపడినవి!

నిరాశ తరుముకురాగా హెన్రీ వెక్కి వెక్కి ఏడ్వసాగాడు.

ఐతే ఇలాటి దారుణమైన హఠాత్ దుర్ఘటనలో ఓదార్పే లేదా? తన దుఃఖాగ్నికి కారణమైన వన్యమృగాల వంటి యీ దుర్ఘటనలబారి నుంచి తనను తాను రక్షించుకునేందుకు వేరొక మార్గమే లేదా? ఒంటరిగా నిస్సహాయస్థితిలో ఇలా కుంగిపోవలసిందేనా? సంవత్సరాల తరబడిగా ఎన్నెన్నో ఉద్గ్రంథాలు చదివి, ఎంతో

---

రచన
కార్లో డొస్సీ

అనువాదం
ఇంద్రజిత్

విజ్ఞానాన్ని శ్రమపడి పర్చికూర్చుకొని, ఎంతోమంది అనుభవాలను జీర్ణించుకొని, తీరా ఇలాటి ఆపత్సమయంలో ఆ అనుభవమంతా కొరగాకుండా పోవలసిందేనా? దురదృష్టాలతో చెలిమిచేసి, బతుకుబాటలోని అడ్డంకులను అర్థంచేసుకొని, వాటిని తొలగించుకోలేని అసమర్థత ఎందుకు దాపరించింది? తన యీ విజ్ఞానమంతా బూడిదలో పోసిన పన్నీరై, తన భావి జీవితాన్ని తీర్చిదిద్దలేని స్థితిలో, తనకది ఏ విధంగా ఉపయోగపడగలదు? మానవుడు మహామేధావి అనే సాహసం ఎవరికి వుంటుంది? ఆలోచనా తరంగాలతో ఉక్కిరిబిక్కిరవడంవల్ల జీవితానికి ప్రయోజన మేమైనా ఏర్పడిందా మరి?

తాను చదివిన వేదాంతం ఇప్పుడు తన రక్షణకు రాగాక! తాను ఆలోచించలేని, తనకు ఎదురవని అనుభవాలను గూర్చి తెలుసుకొని, వాటిని కూలంకషంగా చర్చించి. ఆ సారాన్ని అందించి, ప్రతిదానికీ ఏదో ఒక కారణాన్ని చూపుతూ, దేన్నిగూర్చీ ఎన్నడూ ఆశ్చర్యపడకుండా, అన్నివిషయాలనూ నచ్చచెప్పిన సర్వసమర్థత ఉన్న వేదాంతం! ఇపిక్యూరిస్ బీదరికాన్ని ఐశ్వర్యంగా మార్చిన వేదాంతం! సెనాకా సౌఖ్యాన్నే మహాభాగ్యంగా సృష్టించగలిగిన వేదాంతం! సోక్రెటీస్ మరణాన్ని చర్చావేదికగానూ, ఒక గొప్ప పరిశోధనగానూ మార్చగలిగిన వేదాంతం! తనను ప్రేమించి. ఆరాధించే వారిని ఏనాడూ విడనాడని, అదృష్టదేవత విరోధం పూనగా చేరదీసి ఓదార్చేందుకు ఎల్లవేళలా సంసిద్ధంగా ఉండే వేదాంతమా! కష్టసమయంలో సాక్షాత్కరించి నన్ను ఓదారుస్తావుగాక! అత్యున్నతమైన పీఠాన్ని అలంకరించి నన్ను ఓదారుస్తావుగాక! అత్యున్నతమైన పీఠాన్ని అలంకరించి స్వచ్ఛమైన రూపాన్ని ధరించిన నీకే తెలుసు యీ ప్రపంచమంటే ఏమిటో! ఇదంతా ఒక్క బిందువు; గణనకురాని ఒక్క నలుసు! పోతే తన ఉద్రేకాలలో ఊగిపొయ్యే మానవుడు, విశాల విశ్వంతో పోల్చబడితే ఎంత? జీవితమనే మెరుపుకూ, మృత్యువనే ఉరుముకూ మధ్య మానవుడు ఎక్కడుంటాడు? ఎంత అల్పుడు!

వేదాంతమా! నా పెదవులమీద చిరునవ్వు చిలకరించపోతే మానె — కనీసం విజ్ఞులు చూపే నిర్లక్ష్యభావాన్నయినా నాకు ప్రసాదించు! అబద్ధాలాడైనా సరే నన్ను ఓదార్చు. ప్రతి కీడులోను ఏదో ఒక మేలు ఉండనే ఉంటుందనికదా నీవు చెపుతావు! ప్రకృతి తల్లిలాటిదనీ, అది ఏంచేసినా

మానవుని మేలునే ఉద్దేశిస్తుందనీ నీవు చెపుతావు కదా! మేఘావృతమైన ఆకసానికి పైభాగంలో స్వచ్ఛమైన ధవళరూపమైన ఆకసభాగం ఉన్న దంటావు కదా! ఈ మేఘాలు పటాపంచలయి దివ్యమైన వెలుగు ప్రసారమై తీరుతుం దంటావు కదా!

మానవుడా! జీవితం బాధాకరమైనదైతే, మృత్యువే చిటారుకొమ్మగా ఉండే యీ బాధలనుంచి నిన్ను విముక్తుణ్ణి చేస్తుందే! బాధలనుంచి నిన్ను విముక్తుణ్ణి చేస్తుందే! బాధలన్నీ మృత్యువుతో తీరిపొయ్యేపక్షంలో — దాన్నుంచి తప్పించుకోవాలని మూర్ఖమైన ప్రయత్నాలు చేస్తూ మృత్యువును దుమ్మెత్తిపోస్తా వెందుకు? నీవు నిజంగా ప్రేమించే వ్యక్తులు మృత్యుగహ్వారంలో ఉన్నప్పుడు, వారీ ప్రాపంచిక బాధలనుంచి శాశ్వతంగా విముక్తులు కాబోతున్న శుభ సమయంలో, వారిని మృత్యువునుంచి తప్పించి తిరిగి ఇహలోక బాధలకు గురిచేసే ప్రయత్న మెందుకు చేస్తావు?


నీవు నిజంగా ప్రేమించేవారిని!

ఐతే మానవుడా! నీ వెప్పుడైనా నిజంగా, హృదయపూర్వకంగా ప్రేమించావా? లేదా అలా ప్రేమించానని భ్రమిస్తున్నావా? విసా అందాలబరిణె! కాని వయసు పెరిగే



"అది కాదెహే! మన పెళ్ళై ఏడేళ్ళైంది. ఓ ఏడు కవల పిల్లలు పుట్టేరుగా!!

కొద్దీ, ముసలితనం తరుముకొస్తే ఆమె కురూపిగా మారిపోతుంది. అప్పుడామె మధురగాత్రిగా కానిపించదు; అందవిహీనంగానూ, దుష్టురాలుగానూ కనిపిస్తుంది. ఆమె ఇప్పుడే చనిపోతే, జీవితాంతంవరకూ ఆమె అందచందాలతో నా కన్నులలో ప్రతిఫలిస్తూనే ఉంటుంది. కనుక ఆమె శాశ్వతంగా నవయవ్వనవతిగా, సౌందర్యవతిగా, సౌకుమార్యంతో, విలాసంతో మూసపోయబడినదిగా నీ కన్నులలో కాపరం చేస్తుంది.... విధానంలో, ఇదే రూపాన ఆమె శాశ్వతంగా నీకు అంకితమై పోతుంది. ప్రణయం తృప్తివల్ల ఖర్చుబడుతుంది;



"పరీక్ష చేసిన డాక్టరు ఫీజు ముట్టజెప్పాను. ఎందుకంటే అతను బ్రతకాలిగా ?"

"ఔన్లెండి"

"మందులు కొని షాపు యజమానికి బిల్లు చెల్లించాను. ఏమంటే అతనూ బ్రతకాలి గదా ?"

"నిజమే లెండి"

"మందులు తెచ్చి అవతల పారబోశాను. ఎందుకంటే, నేనుకూడా బ్రతకాలి గదూ ?"

---

కోర్కెలవల్ల వర్ధిల్లుతుంది. కొన్ని ఆదర్శాలను మనం ప్రేమించి ఆరాధించి గొప్పగా చూసే కారణం – వాటిని మన మీ జన్మలో అందుకోలేక పోవటమే! కనుక ఆమె నీ ఊహించిన తృప్తిని ఇవ్వకుండానే శాశ్వతంగా అంతర్ధానమైపోయి, తన అందచందాలనూ, అనుభవాల తాలూకు జ్ఞాపకాలను జీవితమంతా ఊహించి ఆనందించే అవకాశాలను ఇవ్వటం మంచిది కాదా? పోతే నీవు మహాపండితుడి వయ్యేందుకే జన్మించావు; అందుకెంతో పఠనం అవసరం; ఆ పఠనానికి ప్రశాంతత ముఖ్యం. ఐతే అలాటి ప్రశాంతత ఒంటరితనంలోగాక మరెక్కడ లభ్యమౌతుంది? ఈ సంసార సాగరంలో ఇరుక్కొని నీవు పయనించే ఓడ సముద్ర తరంగాలలో ఢీకొంటూవుంటే, భార్యా, పిల్లలూ– తమ తిండి తిప్పలకొరకూ, తమ వింత కోర్కెలకొరకూ నిన్ను వేధిస్తూంటే ఎంత చిరాకుకు లోనవవలసి వొస్తుంది; నీ మీదనే నీకు అసహ్యం వేయదా? ఏదో ఒక్క మార్గాన్నే ఎన్నుకొని పయనించలేనివాడు ఎన్నటికీ గమ్యస్థానాన్ని జేరలేడు. తన విజ్ఞాన ధనుస్సును లక్ష్యమున్నవైపు వొంచలేని అసమర్థుడు దేన్నీ సాధించలేడు. కనుక దుఃఖమనే యీ దారిన, ఆనందమనే గమ్యస్థానానికి నిన్ను జేర్చేందుకు ఉద్దేశించిన ఆ విధికి కృతజ్ఞుడుగా ఉండాలి. తమను నిర్లక్ష్యం చేసినందుకు ఆ ఉద్గ్రంథాలు అలగలేదు; అవి నిన్ను క్షమించి, నీ కొరకై వేచిఉండి తమలో దాచిన అమోఘ సత్యాలను నీకు అందించేందుకు సిద్ధంగా ఉన్నవి. ఆ పాత స్నేహితులమధ్య ఎన్నిగంటలు

ఎన్నిరోజులు గడిపావో, ఆ సారాంశాలను గ్రహించి ఎంతగా ఆనందించావో, తన్మయం చెందావో! ఈ రక్తమాంసాలు ఆశచూపే అపవిత్రమైన కోర్కెలకు అతీతుడవై, ఆ ఇనుపగొలుసులనుంచి విడివడి, ఈ ప్రపంచమనే మిథ్యను గ్రహించి, కళ్లు తెరిచి అసలుజీవిత మేమిటనే ప్రశ్నతో బయలుదేరి, కాచివడబోసిన సత్యాలను ఏరుకొని ఎంత విజ్ఞుడవయ్యావో! ఆ చదివిన చదువులతో వ్యక్తిత్వమే మారిపోయి, నీలోని వేరొక మానవుడు—మానవుడా వాడు — ఒక దివ్యశక్తి వర్థిల్లి, ఎన్నో కొత్త కొత్త అభిప్రాయాలు ఏర్పర్చుకొని, భావిలో ఆ భగవానుని జేరి దివ్యత్వంలో ఐక్యమై పొయ్యేందుకుగాను నీవు ఏర్పరుచుకొన్న నిచ్చెనమెట్లు — ఆ విజ్ఞాన సాధన!

హెన్రీ వెక్కిళ్లు మాయమౌతున్నవి. కన్నులలోని ఖేదబిందువులు ఇంకిపోతున్నవి. విజయాన్ని సాధించిన సూచనగా కళ్లు మెరుస్తున్నవి. తాను చెవికోసుకొనే వేదాంతమే రూపురేఖలు దిద్దుకొని తన వొళ్ళో కూర్చొని, తన భుజం మీద తలవేళ్లాడేసి నట్లుంది.

ఇంతకు పూర్వం ముడుచుకొనిపోయిన డాక్టర్ ముఖం ఇప్పుడు విక



"నా షేవింగ్ బ్రష్ ఇలా ఐపోయిందేం?"
"బాగానే ఉందండోయ్. నాకేం తెలుస్తుందీ! నిన్న కత్తిపీటకి రంగువేసిన వాడు బాగానే ఉంది మరి."

సించి ఉన్నది. గదిలో ప్రవేశిస్తూనే డాక్టర్ పెదవులమీద చిరునవ్వు చిందులేసింది. డాక్టరూ, హెన్రీ ఒకరినొకరు చూసుకొని ఆశ్చర్య చకితులయ్యారు.

"ఆమె రక్షించ బడింది!" డాక్టర్ ఖంగుమనే కంఠస్వరంతో అరిచాడు.

"నిజంగానా!" హెన్రీ కంఠస్వరం వొణికింది.

అది ఖేదమా? మోదమా?

ఉద్రేకాలను గూర్చి పఠిస్తూ, అనుభవాలను గ్రహించే విద్యార్థులారా! మీరే వివరించాలి! ★